12వ పాఠం                                                                 సెప్టెంబరు 11-17

# పారిపోవుచున్న ప్రవక్త

**సబ్బాతు మధ్యాహ్నము :**                                              **సెప్టెంబరు 11**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : యోనా 1; 2:1-9; 3:1-10; యోనా 4:1-11; యూదా 1:21; యిర్మియా 25:5.**

**కంఠతవచనం: "అయితే నూట ఇరువది వేల కంటె ఎక్కువై కుడి ఎడమలు ఎరుగని జనమును బహు పశువులును గల నీనెవె మహా పురము విషయములో నేను విచారపడవద్దా? అని యోనాతో సెలవిచ్చెను" (యోనా 4:11).**

బైబిలులోని ఆసక్తికరమైన వృత్తాంతాలలో యోనా వృత్తాంతము ఒకటి. ఒక ప్రత్యేకమైన సేవ చేయు నిమిత్తము దేవుడు యోనాను ఎన్నుకున్నాడు. అయితే యోనా దేవుని యొద్ద నుండి పారిపోయాడు. యోనా తన మనస్సు మార్చుకొని దేవునికి విధేయత చూపించుటకు దేవుడు సహాయము చేసాడు. యోనా చేసిన పని చాలా విజయవంతం అయింది. అయితే తరువాత ఏమి జరిగింది? నినెవే పట్టణస్తుల దోషములను క్షమించి వారిని కాపాడినందుకు యోనా దేవుని మీద కోపగించుకొనెను.

ఎవరైన ఒకరు విశ్రాంతిలో లేరనుకొనుటకు మాదిరిగా యోనా ఉన్నాడు. అతడు దుఃఖించినపుడు అతనికి నెమ్మదిలేదు. నన్నిక బ్రతుకనియ్యక చంపుమని యెహోవాకు మనవి చేసెను (యోనా 4:3).

యోనా యొక్క వృత్తాంతమును గురించి యేసు తానే స్వయంగా మాట్లాడియున్నాడు. 'నీనెవె వారు యోనా ప్రకటన విని మారు మనసు పొందిరి గనుక విమర్శ సమయమున నీనెవె వారు ఈ తరము వారితో నిలువబడి వారి మీద నేరస్థాపన చేతురు. ఇదిగో యోనాకంటె గొప్పవాడు ఇక్కడ ఉన్నాడు (మత్తయి 12:41) యోనా కన్నా గొప్పవాడు యేసు. ఆ విధముగా కాని యెడల యేసు మనకు రక్షకుడు కానేరడు.

ఈ వారము మనము యోనా యొక్క వృత్తాంతమును అధ్యయనం చేద్దాము. పారిపోయిన ఈ ప్రవక్త నుండి విశ్రాంతిని గూర్చి మనము ఏమి నేర్చుకొనగలము?

ఆదివారం సెప్టెంబరు 12

## పారిపోవుచున్నాడు (యోనా 1)

వర్తమానమును అందించే ప్రవక్తగా యోనా గొప్ప విజయమును పొందాడు. అతడు నినెవే ప్రజలను వారి పాపములు విడిచి పెట్టమని హెచ్చరించెను. వారు విధేయత చూపారు. అయితే మొదటగా యోనా సమ్మతితో పని చేయుటకు ఇష్టపడలేదు. నినెవే పట్టణమునకు వెళ్ళమని దేవుడతనికి చెప్పినపుడు యోనా కలవరము చెందాడు. దేవుని మీద నమ్మకము లేనట్లు యోనా మాట్లాడెను. అందువలననే యోనాకు విశ్రాంతి గాని సమాధానము గాని లేదు. మనకు శ్రమలు వచ్చినపుడు ఏమి చేయాలని యేసు చెప్పెనో దానిని అతడు చేయలేదు. "నా యొద్ద నేర్చుకొనుడి, నా బోధ వినుడి. నేను సాత్వికుడను, దీన మనస్సు గలవాడను, నా కాడి సుళువుగాను నా భారము తేలికగాను ఉన్నవి" (మత్త 11:29,30). యోనా తన విశ్రాంతిని తానే కనుగొనుటకు తీర్మానించుకొనెను. ఏవిధముగా కనుగొనాలనుకున్నాడు? దేవునికి దూరముగా పారిపోవుట ద్వారా విశ్రాంతిని కనుగొనవచ్చు అనుకున్నాడు.

**దేవునికి దూరముగా ఉండి విశ్రాంతిని ఎక్కడకనుగొనాలనుకున్నాడు? ఆ ఆలోచన యోనాకు పనిచేసినదా? (యోనా 1 చదువుడి).**

యోనా వేరే మార్గములో వెళ్ళిపోతున్నాడు. అది దేవుడు చెప్పిన దానికి పూర్తిగా విరుద్దము. ఇతర ప్రవక్తలు వారికి సమస్యలు ఎదురైనపుడు వారికున్న బాధలను గూర్చి దేవుని అడిగేవారు (నిర్గమ 4:13). ఇక్కడ యోనా సమస్యను గూర్చి ప్రార్థించుటకు సిద్దముగా లేడు. అతడు పరుగెత్తుకొని దేవుని యొద్ద నుండి పారిపోయాడు.

ప్రజలకు తన వర్తమానమును అందించవలసిందని దేవుడు యోనాను పంపించడము ఇది మొదటిసారి కాదు. అప్పుడు దేవుడు ఏమి చేయమని చెప్పెనో యోనా దానిని చేసాడు (2కొరింథి 14:25) ఈసారి ఆవిధముగా చేయలేదు. ఎందువలన?

దీనికి జవాబును మనకు చరిత్ర చూపుతుంది. యోనా ఇశ్రాయేలులో పనిచేసినపుడు సమీప ప్రాచ్యము (నియర్ ఈస్టు)లో అష్షూరీయులు పరిపాలన చేయుచున్నారు. అప్పటికి 75 సం॥ల క్రితం అష్షూరు రాజైన సన్హెరీబు యూదా పట్టణములన్నిటి మీదికి వచ్చి వాటిని పట్టుకొనెను. 20 సం॥ల క్రితం అష్షూరీయులు ఇశ్రాయేలును సమరయను ఓడించింది. అంతట రాజైన హిజ్కియా అష్షూరుకు వ్యతిరేకముగా పోరాడెను.

ఇపుడు అష్షూరు సైన్యము పగతీర్చుకోవాలనుకుంటుంది. బైబిలు చరిత్ర ప్రకారము (2రాజులు 18, యెష 36) నినెవెలోని లాకీషు పట్టణములో ఉన్న రాజగృహములోని గోడలపై చెక్కిన చిత్రాలు ఆ నగరములో ఉన్న తీవ్రమైన దుర్మార్గపు పరిస్థితులను చూడవచ్చును. రాజైనా హిజ్కియా రాజ్యములో లాకీషు పట్టణము చాలా ప్రాముఖ్యమైనది. అష్షూరు రాజైన సన్హెరీబు లాకీషు పట్టణమును జయించినపుడు వందలాది, వేలాదిమంది ప్రజలను కఱ్ఱలతో పొడిచి చంపేశాడు. యూదా రాజైన హిజ్కియాను సమర్ధించిన ప్రజలను వారు ప్రాణములతో ఉండగానే వారి చర్మాలను ఒలిచి బాధించాడు. బ్రతికియున్న మిగిలిన ప్రజలను సన్హెరీబు బానిసలుగా చేసాడు.

కాబట్టి ఇపుడు నినెవెలో ఉన్న అష్షూరీయులను వారి దుష్టకార్యములను బట్టి ఎదుర్కొనవలసియున్న శిక్షను గూర్చి హెచ్చరించుటకు దేవుడు యోనాను పంపాడు. అట్టి వారి యొద్దకు యోనా వెళ్ళనందున ఆశ్చర్యముందా?

**సోమవారం** **సెప్టెంబరు 13**

## మూడు దినములు విశ్రాంతిలో ఉండెను (యోనా 2:1-9)

మనము దేవునినుండి పారిపోయినపుడు ప్రమాదములోనికి వెళ్ళిపోతున్నాము. దేవుని నుండి పారిపోవుటకు యోనా ఓడ ఎక్కాడు. ఓడ అడుగు భాగానికి వెళ్ళి పండుకొని గాఢంగా నిద్రపోయాడు. అతని విశ్రాంతి బహు తక్కువ సమయము మాత్రమే ఉన్నది. యోనాని నిద్రలేపుటకు దేవుడు ఒక గొప్ప తుఫానును పంపాడు. తనను సముద్రములోనికి విసిరి వేయమని యోనా ఓడ నావికులకు చెప్పెను. అయితే యోనాను రక్షించుట కొరకు ఒక పెద్ద మత్స్యమును దేవుడు పంపించెను.

యోనా ఆ చేప కడుపులో మూడు దినాలు విశ్రాంతి తీసుకొనే విధముగా బలవంతము చేయబడెను. ఆ సమయములోనే అతనికి దేవుడెంత అవసరమో యోనా తెలుసుకున్నాడు. దేవుని మీద తప్ప మరొక దేని మీదను ఆధారపడుటకు అవకాశములేని పరిస్థితులను దేవుడు తీసుకొని వస్తాడు. అప్పుడు యేసయ్య మనకు అవసరమైన వాడనే పరిస్థితికి చేరుకుంటాము.

**ఆ మత్స్యము కడుపులో నుండి యోనా చేసిన ప్రార్థన గూర్చి చదవండి. (యోనా 2:1-9) దేనిని గురించి ఏమని ప్రార్థించెను?**

నిజముగా యోనా చాలా లోతైన సమస్యతో పాటు చాలా ప్రమాదములో ఉన్నాడు.

అందు నిమిత్తమే అతడు ప్రార్థించెను. అతడు దేవాలయమును గూర్చి ప్రార్థించెను. "నీ సన్నిధిలో నుండి నేను వెలివేయబడినను, నీ పరిశుద్ధాలయము తట్టు మరల చూచెదననుకొంటిని" (యోనా 2:4) యోనా ఈ విధముగా ఎందుకు ప్రార్థించెను?

ఆయన ప్రార్థనలో దేవాలయము అతి ప్రధానమైన భాగముగా ఉండెను. మన ప్రార్థనలో కూడా దేవాలయము ముఖ్యమైనదై యుండాలి. పాతనిబంధనలో చూచినపుడు దేవుడు కనిపించే చోటు కేవలం దేవాలయములోనే అనగా 'పరిశుద్ధ స్థలము' అని అర్థము (నిర్గ 15:17; 25:8). పరిశుద్ధ స్థలము లేక పరిశుద్ధమందిరము దేవునితో సంభాషించుటకును ఆయనను ప్రార్థించుటకును ఒకే కేంద్రమైయున్నది.

అయితే యోనా పాతనిబంధనలోని పరిశుద్ధ మందిరము గూర్చి మాట్లాడుట లేదు. రాజైన సొలోమోను నిర్మించిన మందిరమును గూర్చి కూడా యోనా మాట్లాడుట లేదు. పరలోకములోని దేవాలయమును గూర్చి లేక పరిశుద్ద మందిరమును గూర్చి మాట్లాడుచున్నాడు. ఆయనకు కలిగిన నిరీక్షణ పరలోకమందిరము నుండే వచ్చినది. ఎందువలన; అక్కడ పాపుల కొరకు రక్షకుడు మరియు ఆయన కృప ఉన్నందున అతడు దానిని జ్ఞాపకముంచుకొనెను.

యోనా చివరిగా ఈ బైబిలు సత్యమును చూడగలిగాడు. యోనాకు ఇప్పుడు కృపను గూర్చి అర్థమైంది. కృపామయుడైన దేవుని యొద్ద నుండి పాప క్షమాపణ మరియు పాపమును జయించ గలిగే శక్తి లభించును. ఇపుడు యోనా నినెవేకి వెళ్ళుటకు తీర్మానించుకున్నాడు.

ఒక పెద్ద మత్స్యము యొక్క కడుపులో యోనా ఏవిధముగా తన సమస్యను ఒక నూతన విధానములో చూడగలిగెను. ఇది ఏమి బోధిస్తుంది?

**మంగళవారం** **సెప్టెంబరు 14**

## ఒక పనిని సంతృప్తికరముగా ముగించెను (యోనా 3:1-10)

నీనెవె నగరము ఎంత పెద్దది? ఇశ్రాయేలులో ఉన్న పట్టణముతో నినెవె పట్టణాన్ని పోల్చి చూడండి. అప్పుడు నినెవె ఒక పెద్ద పట్టణమని మీరు చూడగలరు. నినెవె పట్టణము దేవుని దృష్టికి గొప్పదై మూడు దినముల ప్రయాణమంత పరిమాణముగల పట్టణమని బైబిలు చెబుతుంది (యోనా 3:3).

**నీనెవెలో యోనా బోధించుచున్నట్లు యోనా 3:1–10లో ఉంది. దుర్మార్గముతో నిండిన ఆ పట్టణ ప్రజలు యోనా వర్తమానమును ఎట్లు స్వీకరించారు? ఇతర జనులలో**

**బైబిలు సత్యాలను పంచుకొనే విషయములో ఈ వృత్తాంతమునుండి ఏమి నేర్చుకుంటాము?**

యోనా ఆ నగరము మధ్యకు వెళ్ళి దేవుని నుండి వచ్చిన వర్తమానము వారికి బోధించడం ఆరంభించాడు. 40 దినముల తరువాత నీనెవె ధ్వంసమైపోవునని చెప్పాడు (యోనా 3:4). చాలా శక్తివంతముగా తన వర్తమానమును ప్రకటించాడు. ఏ అంశాన్నయితే వారికి ప్రత్యేకముగా అందించాలో ఆ విషయాన్ని నిర్భయముగా బోధించాడు. వెంటనే అక్కడి ప్రజలు ఆ వర్తమానమును అంగీకరించారు. యోనా చేసిన హెచ్చరికల విషయమై ప్రజలందరు నమ్మారు. వెంటనే పట్టణపు రాజు ఒక ప్రకటన చేసాడు. సమీప ప్రాచ్య దేశాలలో ఏదైనా తీర్మానాలలో మార్పు సంభవించినచో రాజు ముందుగా ప్రకటన చేస్తాడు. అది బైబిలు కాలములో ఉన్న ఆచారము. ప్రజలందరు ఉపవాసముండి గోనె బట్టలు ధరించి మారుమనస్సు పొందమని చెప్పెను. జంతువులకు కూడా ఆహారముగాని త్రాగుటకు నీరు గాని ఇవ్వకూడదని అంగీకరించారు. రాజు బూడిదెలో కూర్చున్నాడు. రాజు ఆ విధంగా చేయుట ద్వారా, తన హృదయములోని చెడును విసర్జించి, గర్వమును తీసివేసుకున్నాడని అర్థము.

**యోనా 3:6-9 చదువుడి. యిర్మీయా 25:5; యెహెజ్కేలు 14:6; ప్రకటన 2:5తో పోల్చి చూడుడి. పాపము యెడల మనస్సు మార్చుకొని విచార హృదయముతో రాజు మాట్లాడుట ద్వారా పాపమును గూర్చి ఎట్టి స్వభావము చూపాడు?**

పాపము విషయమై విచారమును వ్యక్తపరుస్తూ బైబిలు సత్యములను సంపూర్ణముగా అర్థము చేసుకొని రాజు మాట్లాడినట్లు తెలుసుకొనగలము. యోనా ప్రజలతో మాట్లాడుచుండగా నీనెవె ప్రజల యొక్క హృదయాలలో పరిశుద్ధాత్మ గట్టిగా కృషి చేయుట వలన అందరిలో గొప్ప మారుమనస్సు కలిగి పాపమును విడిచి పెట్టారు.

దేవుని యొక్క సున్నితమైన ప్రేమను గూర్చి నీనెవె క్రైస్తవులకు తెలియకపోయినను దేవుడు గత కాలములో ఇశ్రాయేలీయులను ఏవిధముగా నడిపించాడో వారు చూసి తెలుసుకున్నవారే. అందుచేత వారు దేవుని యొక్క హెచ్చరిక వర్తమానమును అంగీకరించారు. వారు రక్షింపబడుటకు వారి మంచి ప్రవర్తన కారణము కాదని, అది కేవలం దేవుని యొక్క కృప వలననే రక్షింపబడిరి.

మన క్రైస్తవ అనుభవములో పాపమును విడిచి పెట్టాలనే నియమము ఎందువలన అంత ప్రాముఖ్యము. పాపమును విడచుట అంటే నిజమైన అర్థమేమిటి?

బుధవారం సెప్టెంబరు 15

## కోపముగా ఉన్న సేవకుడు, విశ్రాంతి తీసుకోలేదు (యోనా 4:1-11)

**యోనా 4:1-11 చదువుడి. ఈ వాక్యాల ప్రకారము యోనా ఏమాత్రము పరిపూర్ణుడుగా లేడు. యోనాకున్న సమస్య ఏమిటి? అతడు చేసిన తప్పిదములనుండి మనము ఏమి నేర్చుకొనగలము?**

దేవుడు యోనా నిర్వహించిన పనిని గొప్ప విజయవంతం చేసినందుకు యోనా దేవునిమీద కోపముగా ఉన్నట్లు యోనా 4 వివరిస్తుంది. 40 దినముల తరువాత ఆ పట్టణమును దేవుడు నాశనము చేయబోవుచున్నాడని నీనెవె ప్రజలకు యోనా ప్రకటించాడు. అయితే ప్రజలు వారి పాపములను విడిచిపెట్టారు. వారి హృదయములు పశ్చాత్తాపము చెందాయి. దేవుడు మార్పు చెందిన వారి హృదయములను అంగీకరించెను. దేవుడు వారి యెడల తన కృపను చూపించాడు. అయితే ఇప్పుడు యోనాను ఆ ప్రజలు బుద్ధిలేనివాడు అబద్ధికుడుగా చూస్తారేమోయని భయపడుచున్నాడు.

ఈ వృత్తాంతము ద్వారా దేవుని వెంబడించేవారు మరియు ఆయన నియమించుకొనిన ప్రవక్తలు కూడా కొన్ని విషయాలలో ఎదుగవలసియున్నదని మనకు చూపిస్తున్నది.

“దేవుడు ఆ పట్టణమును నిర్మూలము చేయుటలేదని గ్రహించాడు. అవును. ప్రజలు దుర్మార్గులే అయితే వారి యొద్దకు వచ్చిన హెచ్చరికను అంగీకరించారు. వారు సమాధి దుస్తులను ధరించారు. తలల మీద బూడిద పోసుకున్నారు. ఇవన్నియు కూడా వారు చేసిన పాపముల విషయమై పశ్చాత్తాపము చెందుచున్నట్లు దేవునికి చూపించుటకు చేసారు. దేవుడు ఆ ప్రజల యెడల చూపించిన కృపను బట్టి అందరికంటే ముందుగా సంతోషించే వారిలో యోనా ఉండాలి. అయితే యోనా ఆవిధముగా చేయలేదు. యోనా ఒక అబద్ధ ప్రవక్త అని ప్రజలనుకుంటారని ఆందోళన చెందాడు. ప్రజలు రక్షణ పొందడము కన్నా, యోనాకు తన వ్యక్తిగత పరువే గొప్పదిగా భావించాడు. ఆ భయంకరమైన పట్టణములో రక్షింపబడిన ప్రజల యొక్క విలువను గుర్తించుటలో యోనా అపజయము పొందాడు” ఎలెన్ జి వైట్, ప్రవక్తలు మరియు రాజులు, పుట 271.

యోనా యెడల దేవుడు దీర్ఘశాంతము కలిగియున్నాడు. ఆ వృత్తాంతమంతటిలో యోనాతో కలిసి పనిచేయుటకు దేవుడు సిద్దముగానే యున్నాడు. అయితే యోనా పారిపోయినప్పుడు దేవుడు ఒక పెద్ద మత్స్యమును నియమించి దాని ద్వారా అతనిని తిరిగి

తన పనిలో పెట్టాడు. ఇపుడు యోనా కోపము చెందినపుడు దేవుడు అతని భావములు తప్పని చూపించి అతనికి సహాయపడుటకు ప్రయత్నించాడు. నీవు కోపగించుకోవడం సరియైనదే అని నీవు అనుకొనుచున్నావా? (యోనా 4:4)

**లూకా 9:51-56 చదువుడి. ఈ వాక్యాలలో ఉన్న కథనం ప్రకారము యోనా గ్రంథములో ఉన్న విషయానికి సమానముగా ఉన్నట్లు ఏవిధంగా అనుకొనగలవు?**

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించి తనకుమారుని అనుగ్రహించెను. ఆయన ఆ విధముగా చేసాడు కాబట్టి ఎందరైతే ఆయనను నమ్ముతారో వారి జీవితాలను పోగొట్టుకొనరు గాని శాశ్వతకాలము జీవిస్తారు" (యోహా 3:16) ఈ విషయాన్ని నికోదేముకు చెప్పిన దేవుడే యోనాకు కూడా చెప్పాడు (యోనా 4:11) చివరికి నీనెవె పట్టణములోని ప్రజలను మరియు జంతువులను అందరిని కాపాడెను.

గురువారం సెప్టెంబరు 16

## దేవుని ప్రేమలో క్షేమముగా నిలిచియుండుట (యూదా 1:21)

నీనెవె ప్రమాదముతో నిండియున్న పట్టణము. అయితే యోనా వృత్తాంతములో నీనెవె ప్రజలు నిజమైన సమస్య కాదు. యోనా నిజమైన సమస్య. ఈ వృత్తాంతము యొక్క ఆరంభములో యోనా పారిపోతున్నపుడు దేవుడు యోనా వెంబడి వెళ్ళాడు. దేవుడు ఎందుకు యోనాను వెంబడించాడు? కేవలం ప్రేమ వలననే!. దేవుడు యోనాను ప్రేమించాడు. దేవుడు ఆయనను ప్రేమించే వారిని విడిచి పెట్టడు. యోనా వర్తమానము నీనెవె ప్రజలకు ఎంత అవసరమో యోనా నీనెవె పట్టణనానికి ప్రయాణమై వెళ్ళడం యోనాకు కూడా అంతే అవసరము. దీని వెనుక దేవుని యొక్క ప్రేమ దాగియున్నది. దేవునికి మన యెడల ఉన్న ఆశ్చర్యకరమైన ప్రేమను బాగుగా అర్థము చేసుకొనుటకు యూదా పుస్తకాన్ని పరిశీలించినచో అది ఆ ప్రేమ అర్థమయ్యేలా సహాయపడుతుంది.

**యూదా పుస్తకమును చదవండి. దేవుని యొక్క ప్రేమలో మనము క్షేమముగా ఎట్లు నిలిచియుండగలమో ఆ పుస్తకం చూపిస్తుంది (యూదా 1:21) దాని అర్థమేమిటి?**

"దేవుని ప్రేమలో క్షేమముగా నిలిచియుండుడి" (యూదా 1:21) అని యూదా మనకు చెప్పుచున్నాడు. మనలను దేవుని ప్రేమలో క్షేమముగా ఉంచుకొనుట ద్వారా ఇతరులకు సహాయపడే విధముగా ఉంటూ వారి యెడల మనము ఎంత జాగ్రత్త వహించుచున్నామో

వారికి తెలిసేటట్లు చేయాలి. తరువాత వాక్యములో యూదా ఈ విధంగా చెప్పుచున్నాడు. "సందేహపడు వారి మీద కనికరము చూపుడి. అగ్నిలో నుండి లాగినట్లు కొందరిని రక్షించుడి మరియు కొందరిని కరుణించుడి" (యూదా 1:22,23).

**యూదా 1:20-22 చదువుడి. ఈ వాక్యాలు ఏమి చెప్పుచున్నవి? యోనా వృత్తాంతమును బాగుగా అర్థము చేసుకొనుటకు ఈ వాక్యాలు ఏవిధముగా సహాయపడును? ఇంకా ఈ వాక్యాలు ఏమి బోధిస్తున్నాయి?**

యోనా హృదయములో దాగియున్న మలినమైన భావములను అతడు తెలుసుకొనులాగున దేవుడు యోనాను నీనెవె పట్టణానికి వెళ్ళమని చెప్పెను. యోనాకు నీనెవె ప్రజలంటే ఇష్టముండకపోవచ్చు. అయితే వారిని ఎంతో లోతుగా ద్వేషిస్తున్నాడో అతనికి తెలియకపోవచ్చును. పరలోకములో తనకు పొరుగువానిగా నీనెవె పట్టణానికి చెందిన మనిషి ఉండకూడదని అనుకొనవచ్చు. దేవుడు ప్రేమించినట్లు యోనా కూడా ఇతరులను ప్రేమించాలని అతనికి తెలియదు. నీనెవె ప్రజలు రక్షింపబడి తన రాజ్యములో చేరాలని దేవుడు కోరుచున్నాడు. యోనాను దేవుడు ప్రేమిస్తున్నాడు గనుక దేవుడు తనని నీనెవెకు పంపాడు. యోనా దేవునికి విధేయత చూపుట ద్వారా లభించే విశ్రాంతిని యోనా పొందాలని ఇతరులను కూడా ఆ విశ్రాంతిలో తనతోపాటు చేర్చాలని దేవుని ఉద్దేశమైయున్నది.

**ప్రజలను రక్షించుటలో దేవునితో కలిసి ఎంత సమయమును గడుపుతున్నావు? ఈ విధమైన పని మనకు యేసునందు ఎట్టి విశ్రాంతిని అనుగ్రహిస్తుంది?**

**శుక్రవారం** **సెప్టెంబరు 17**

## అదనపు అధ్యయనము

"ఒక ముఖ్యమైన పనిని దేవుడు యోనాకు అప్పగించెను. దేవుడు అతనికి ఆ పని విషయములో గొప్ప విజయమును కూడా ఇవ్వగలడు. యోనాను దేవుడు దీవించాలని కోరుకున్నాడు. అయితే యోనా మొదట దేవునికి విధేయత చూపించలేదు. అందువలన యోనాకు చాలా బాధకరమైన అనుభవములు కలిగినవి. యోనా కృంగిన దశలో ఉండగా దేవుడతనిని విడువలేదు. దేవునికున్న రక్షించే అధికారమును, యోనా గుర్తించే వరకు దేవుడు కొన్ని అద్భుతకార్యముల రూపములోను మరియు కొన్ని కష్టకాలములతోను యోనా నేర్చుకునేటట్లు దేవుడే అతనికి సహాయపడ్డాడు. రక్షించే ఈ శక్తికి అవధులు లేవు" ఎలెన్ జి వైట్, ప్రవక్తలు మరియు రాజులు, పుట 266.

"కొన్ని సులభమైన మార్గముల ద్వారా వేలాదిమంది ప్రజలను మనము చేరుకొనగలము. అటువంటి ప్రజలలో కొంత తెలివైన వారిని సుళువుగా చేరగలము. ఈ తెలివైన వారిని అనేకులు సన్మానించుట ద్వారాను, బహుమతులిచ్చుట ద్వారాను చేరుకుంటారు. ఇదే కోవకు చెందిన ప్రజలు ఎవరైతే దేవునిని ప్రేమిస్తారో వారి ద్వారా మనసులు మార్చుకొని దేవునిని వెంబడిస్తారు" ఎలెన్ జి వైట్, క్రీస్తు యొక్క ఉపమాన పాఠములు, పుట 232.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. దేవుని యొద్ద నుండి వచ్చే వర్తమానమును ప్రజలకు అందించే సందర్భములో ఆ ప్రవక్త ప్రకటించిన దాని ప్రకారము నెరవేరినపుడు అతడు ఎందుకు కోపగించుకోవాలి? యోనా యొక్క భావాలనుగూర్చి మీరేమనుకుంటున్నారు? దేవుడు తన ప్రజలతో చాలా సహనముతో పనిచేయునని యోనా వృత్తాంతము ద్వారా ఎట్లు తెలుసుకొనగలము?
2. యోనా వృత్తాంతము ప్రకారము దేవుడు తన చెంత నుండి పారిపోయే వారిని, పాపులను రక్షించుటకు వెనుకాడడని గ్రహించాము. ఇప్పటికీ ప్రభువుని ఎరిగిన వారికి మరియు బైబిలు సత్యాలు తెలిసిన వారికి ఇంకా నూతన హృదయము ఒక నూతన ఆత్మ ఎలా పొందగలరు?
3. యూదా పుస్తకమును మరొకసారి చదవండి. ఈ పుస్తకములో ఉన్న వర్తమానమేమిటి? ఒక సంఘముగా నేడు ఈ వర్తమానము మనకు ఎందుకంత ప్రాముఖ్యమైనది?
4. యేసుతో కలిసి ఆత్మలను రక్షించే విషయములో పనిచేయుట ద్వారా ఆధ్యాత్మికముగా ఎట్లు ఎదగగలము?
5. యోనా నీనెవె వెళ్ళకుండా ఉండుటకు చాలా మంచి కారణాలే ఉండి ఉంటాయి. అయితే ఆ విషయములో యోనా ఎంత తప్పు చేస్తున్నాడో దేవుడు చూపించాడు. యోనా వలెనే ఇతరుల యెడల చెడు అభిప్రాయము కలవారికి ఈ అనుభవము ఎట్లు సహాయపడుతుంది?

❖❖❖